## గ్యాస్ కొరత .. హోటళ్లు మూత... పనోళ్ల జీతాలకు కోత

**సదాశివపేట, మార్చి 21 (ప్రభాతవార్త):** రెక్కాడితే కాని డొక్కాడని పనోళ్ళ జీవితాలను గ్యాస్ అనే మహమ్మారి చిదిమేస్తుంది. కట్టెల పొయ్యిని పొగ గొట్టంతో ఊదుతూ ఆ పొగకు కళ్ల మండుతుండగా వంటలు చేసి ఆ రోజులు మళ్లీ తిరిగి వచ్చాయి. పొగరాని గ్యాస్ పొయ్యికీ అలవాటు పడిన వంట మాస్టారులు కట్టెల పొయ్యి పై చేయలేకపోవడంతో చేసేది ఏమీ లేక వ్యాపారస్తులు తమ హోటళ్లను మూసుకోవాల్సి వచ్చింది. బయటి దేశాలలో యుద్ధ ప్రభావం వలన 15 రోజులుగా కమర్షియల్ గ్యాస్ కొరత ఏర్పడింది. దీంతో చిన్న ఇడ్లీ బండి కొట్టుతో సహ ఫైవ్ స్టార్ హోటల్లో వరకు యజమానులు నానా నరకయాతన పడుతున్నారు. దీని ప్రభావం వలన స్విగ్గీ, జొమాటో లాంటి ఫుడ్ డెలివరీ సంస్థలు తమ కార్యకలాపాలను మూసివేయడంతో అందులో పని చేసే వేలాది మంది డెలివరీ బాయ్స్ రోడ్డున పడ్డారు. పెద్ద కాలేజీ హాస్టల్ లో వారి మెనూ మార్చి వేశారు. గ్యాస్ కొరత ఇంకొన్నాళ్ళు ఇలాగే ఉంటే పరిస్థితి ఎంత తీవ్ర రూపం దాలుస్తుందో ఊహించుకుంటేనే భయమేస్తుంది అని మేధావులు వాపోతున్నారు. సదాశివపేటలో తోపుడు బండిపై చిన్నపాటి టిఫిన్స్ చేసుకునే వారి బతుకులు గ్యాస్ కొరత వలన చిన్నపాటి వారి వ్యాపారాలు మానుకోవలసి వస్తుంది.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## నిన్నటి బడ్జెట్ అంకెల గారడి : మాజీ ఎమ్మెల్యే

**పాపన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త :**
అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బడ్జెట్, ప్రధానంగా రైతులకు సంబంధించి రెండు లక్షల వరకు రుణ మాఫీ ప్రస్తావననేలేదు, అసలు నిధుల కేటాయింపేలేదు. ముఖ్యంగా యువతకు సంబంధించి ఉద్యోగాల ప్రస్తావన లేదు, విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కేటాయింపు జరగలేదు, ఉపాధ్యాయ ఉద్యోగస్తు లకు సంబంధించి డిఏ గురించి గానీ పిఆర్సి గురించి గానీ ప్రస్తావించిన లేనే లేదు, మరీ ముఖ్యంగా మెదక్ నియోజకవర్గం లో ప్రధానంగా ఉన్నటువంటి టూరిజం ఏడుపాయల దేవస్థానం, మెదక్ కిల మెదక్ చర్చ్ అదేవిధంగా పోచారం వైల్డ్ లైఫ్ వీటి గురించి ప్రస్తావన లేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ యొక్క పునరుద్ధరణ గురించి అసలు ఆలోచన లేదు, మరీ ముఖ్యంగా ఘణపురం ఆనకట్ట ఎత్తు పెంచుటకానిమహబూబ్ నగర్ ఫతేనగర్ కాలువల పునర్నిర్మాణం గురించి ప్రస్తావన లేకపోవడం చాలా శోచనీయం. ఏది ఏమైనప్పటికీ ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడి తో ఉన్నటువంటి బడ్జెట్. ప్రజా బడ్జెట్ కానే కాదు ఇది కేవలం పెద్దల బడ్జెట్ గానే మిగిలిపోతుంది.



విద్యార్థినులతో మాట్లాడుతున్న అకునూరి మురళి

## సమగ్ర సదుపాయాలతో ఆదర్శ పబ్లిక్ స్కూల్ నిర్మించాలి

**-తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి**

**మర్కుక్, మార్చి 21 (ప్రభాతవార్త):** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలంగా అన్ని వసతులతో కూడిన పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు పక్కాగా ఉండాలని, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి అన్నారు. రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటులో భాగంగా శనివారం మర్కుక్ పోలీస్ హెడ్క్వార్టర్స్ ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు రూపొందించిన ప్రణాళికలను సమీక్షించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అనుకూలంగా విశాలమైన తరగతి గదులు, ప్రీ ప్రైమరీ పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలం, అవసరమైన పరికరాలు కల్పించాలని సూచించారు. ప్రైమరీ స్థాయి 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు సరిపడా గదులు, ఆట స్థలాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పక్కనే ఉన్న ఐదు ఎకరాల విస్తీర్ణంలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు నూతన భవనాలు నిర్మించి, ఆధునిక ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఇండోర్ గేమ్స్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి రేపటి శంకుస్థాపన కార్యక్రమానికి ముందు పూర్తిగా అందించాలని అధికారులను కోరారు. అనంతరం కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన చైర్మన్ విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో టిఎస్‌డబ్ల్యూఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, మర్కుక్ మండల రెవెన్యూ అధికారి సరిత, మండల విద్యాధికారి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

**సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్**

**బెజ్జంకి, మార్చి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రైతులు, కార్మికులు, నిరుద్యోగులను తీవ్రంగా నిరాశ పరిచిందని సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ విమర్శించారు. బెజ్జంకి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన బడ్జెట్‌లో రైతాంగానికి సరైన ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.23,179 కోట్లు కేటాయించినట్లు ప్రకటించగా, గత సంవత్సరం రూ.24 వేల కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. రైతులకు కీలకమైన రైతు భరోసా పథకానికి రూ.25 వేల కోట్లు అవసరం ఉన్నప్పటికీ కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించడం నిరాశ కలిగించే అంశమన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా బడ్జెట్‌లో దాని ప్రస్తావన లేదన్నారు. అలాగే కౌలు రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. పాల ఉత్పత్తిదారులకు లీటర్‌కు రూ.5 ప్రోత్సాహకం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో దానికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ రంగంలో ప్రకృతి వైపరీత్యాల పరిహారం, పంట భీమా, మార్కెట్ జోక్యానికి కూడా సరైన నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ కార్మిక వర్గాన్ని కూడా మరోసారి నిరాశకు గురిచేసిందన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బంది జీతాల పెంపుపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా బడ్జెట్‌లో సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం ఆందోళనకరమన్నారు. ఈ బడ్జెట్ పేదలు, రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగ యువతను తీవ్ర నిరాశకు గురిచేసిందని తిప్పారపు శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మానేపల్లిలో రేణుక ఎల్లమ్మ జాతర

**పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి. మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని మానేపల్లి గ్రామ శివారు గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ కులస్తులు ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మకు జాతర ఉత్సవాన్ని నిర్వహించారు. గౌడ కులస్తులతో పాటు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ తల్లి మొక్కులను తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ణుక ఎల్లమ్మ జాతర మహోత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో భగవంతుని స్మరణతో బాగుండాలి ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమప్పతోపాటు మాజీ జెడ్పిటిసి రమేష్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియాకమైన నరేందర్‌రెడ్డి, కార్యదర్శిగా నియామకమైన నంబద్రి గుప్తా, అధికార ప్రతినిధిగా నియమితులైన మహేష్‌రెడ్డిలను. ఘనంగా శాలువాతో సన్మానించారు. అలాగే బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్ గౌడ్. మాజీ కౌన్సిలర్ సురేష్. బిజెపి సీనియర్ నాయకులు రమేష్ గౌడ్. సైతం రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే...**

నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శనివారం నాడు నెల్లూరు గ్రామానికి చెందిన సర్పంచ్ రంగారెడ్డికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. సర్పంచ్ సోమప్ప టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి. మరి జెడ్పిటిసి రమేష్ గౌడ్ పాల్గొన్నారు



రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి

# నేడు సిద్దిపేటలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

**నర్మెటలో ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీతోపాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు...మొదటి విడత రైతు భరోసా నిధుల విడుదల**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేటలో సిఎం రేవంత్‌రెడ్డి ఈనెల 22న పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.సిఎం రాక సందర్భంగా నంగునూర్ మండలం నర్మెట ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ వద్ద పకడ్బంధీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. నర్మెట ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ ఆవరణలోనే హెలిప్యాడ్ ఏర్పాట్లు చేశారు. హైదారాబాద్ నుంచి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు నర్మెటలకు సిఎం చేరుకుంటారు. నర్మెట గ్రామంలో 62 ఎకరాలలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ప్రారంభించి పైలాన్ ఆవిష్కరిస్తారు. అలాగే ఎన్సాన్‌పల్లి శివారులో 30ఎకరాలలో రూ.78 కోట్లతో నిర్మించిన జిల్లా జైలు కారాగారం, సెంట్రల్ డ్రగ్ స్టోరేజీ, ఆయూష్ ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్‌ను నర్మెట నుంచి సిఎం ప్రారంభించనున్నారు. అలాగే నర్మెట ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ఆవరణలో రూ.80 కోట్లతో నిర్మించ తలపెట్టిన తెలంగాణలోనే మొదటి ఆయిల్ రిఫైనరీ నిర్మాణానికి సిఎం శంకుస్థాపన చేయనున్నారు. ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ ఆవరణలో మూడు రోజులు రైతు మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 150 స్టాళ్లను ఏర్పాటుచేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.



సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమైన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ

రైతు మహోత్సంలో భాగంగా ఏర్పాటు చేసిన 150 స్టాళ్లను సిఎం రేవంత్‌రెడ్డి తిలకించనున్నారు. అనంతరం నర్మెట ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు మొదటి విడతలో ఎకరం లోపు రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేసి ప్రసంగించనున్నారు. భద్రత, తాగునీరు, ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, విద్యుత్, సౌండ్ సిస్టమ్ ఫైర్,అంబులెన్స్ ఏర్పాట్లు చేశారు. సిఎం రాక సందర్భంగా నర్మెటలో జిల్లా కలెక్టర్ హైమావతి, సీపీ రష్మీపెరుమాళ్ ఆధ్వర్యంలో పకడ్బంధీగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

## బిఆర్ఎస్ ఒత్తిడితోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**
సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న,పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడి తీసుకురావడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. పోరాట ఫలితంగానే రాష్ట్రవ్యాప్తంగా ఈ కేంద్రాలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారన్నారు. క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులకు రూ.1600 నుంచి రూ.1700కే అమ్ముకోవాల్సి వచ్చిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే 20 నుంచి 25 శాతం మొక్కజొన్న పంట దళారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ సందర్భంగా పొద్దుతిరుగుడు పంటకు కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. పంటకు క్వింటాల్‌కు రూ.7721 మద్దతు ధర ఉందని, రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలని సూచించారు. సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంటగా ఉండటంతో పాటు పంట మార్పిడికి కూడా ఎంతో ఉపయోగకరమన్నారు. సిద్దిపేట ప్రాంతంలో ఈ యాసంగి సీజన్‌లో మంచి దిగుబడులు రావడానికి ప్రధాన కారణం కాళేశ్వరం ప్రాజెక్టు అని ఒకప్పుడు సిద్దిపేటలో యాసంగి సాగు కేవలం 8 వేల ఎకరాల్లోమాత్రమే ఉండేదని, కాళేశ్వరం జలాల వల్ల అది ప్రస్తుతం 80 వేల ఎకరాలకు పెరిగిందన్నారు. 2005 కరువుసమయంలో పశువులకు గడ్డి లేక ఇబ్బందులు ఎదుర్కొన్న రోజులు గుర్తున్నాయని, అప్పట్లో ఆంధ్రప్రదేశ్ నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల గడ్డి తెప్పించి రైతులకు అందించామని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు తర్వాత సిద్దిపేట పరిసర ప్రాంతాల్లో కరువు పరిస్థితులు లేకుండా రైతులు రెండు పంటలు పండిస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నారని తెలిపారు. రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని హరీశ్ రావు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో పాటు తదితరులు ఉన్నారు.

## సబ్సిడీ పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఎస్సీ కార్పొరేషన్ ఈడి విజయ్ భార్గవ్**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

ఎస్సి కార్పొరేషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పలు స్వయం ఉపాధి పథకాల కోసం జిల్లాలోని అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ భార్గవ్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకాల కింద ఎలక్ట్రిక్ వాహనాలు, వ్యవసాయ అనుబంధ యూనిట్లు, రైస్ మిల్, మిల్క్ బూత్ వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రభుత్వం సబ్సిడీ అందించనుందని, అభ్యర్థుల వార్షిక ఆదాయాన్ని ఆధారంగా తీసుకొని 60 శాతం నుంచి 90 శాతం వరకు సబ్సిడీ ఇవ్వనున్నారని యూనిట్ రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు తీసుకున్న వారికి 90 శాతం సబ్సిడీ, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు తీసుకునే వారికి 80 శాతం, రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు తీసుకునే వారికి 70 శాతం సబ్సిడీ అందించనున్నట్లు వివరిం చారు. రూ.4 లక్షల కంటే ఎక్కువ తీసుకునే వారికి 60 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణపత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్ (అవసరమైతే), సదరం సర్టిఫికేట్ (వికలాంగులైతే), పాస్‌పోర్ట్ సైజు ఫోటో వంటి పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులను మార్చి 17 నుంచి మార్చి 24 వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలి పారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.



ముస్తాబైన ఆలయం

## 27న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

**నర్సాపూర్ మార్చి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులోగల శ్రీరామ నారాయణ క్షేత్రంలో ఆలయ ధర్మకర్త సంగీత రామ్ చందర్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సంగీత రామ్‌చందర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ క్షేత్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కి అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించామన్నారు. ఈ మేరకు శ్రీ రామ నవమి సందర్భంగా క్షేత్రంలో ఈ నెల 27న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఉంటుందని తెలిపారు అంతేగాక ఆ రోజు ఉదయం 7.00 గంటలకు అభిషేకం 9.00 గంటలకు కళ్యాణ మహోత్సవం జరుగుతుందని,కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై రాములవారి కళ్యాణాన్ని తిలకించి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రజలను కోరారు

# బస్సుల కోసం రోడ్డుపైనే ప్రయాణికుల పడిగాపులు

**ఎండలు మండిపోతున్నా.. వర్షం పడుతున్నా రోడ్డుపైనే... దాహం వేస్తే గుక్కెడు నీళ్లు దొరకని పరిస్థితి...**

**నార్సింగి, మార్చి 21, ప్రభాతవార్త**
నార్సింగి మండల కేంద్రం పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది. మండల కేంద్రంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. పట్టణంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నార్సింగి పేరుకే మండల కేంద్రం, మేజర్ గ్రామపంచాయతీ. నిలువ నీడ లేక రోడ్డుపైనే ఉండాల్సిన పరిస్థితి. మౌలిక సదుపాయాలు కల్పించడంలో అటు పాలకులు, ఇటు అధికారులు విఫలమయ్యారు. ప్రజల పరిస్థితి అధ్వానంగా మారింది. బస్సుల కోసం రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. పనుల నిమిత్తం వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చేవారికి మౌలిక వసతులు అందని ద్రాక్షగా మారింది. దాహం వేస్తే గుక్కెడు నీళ్లు దొరకని పరిస్థితి. చివరికి ఒకటి వచ్చినా,రెండు వచ్చినా అవస్థలు పడాల్సిందే. రోజూ వందల సంఖ్యలో కార్మికులు, విద్యార్థులు ప్రయాణాలు చేస్తారు. బస్ కోసం వేచి చూస్తున్న వారికి ఎండ ఎంత మండిపోతున్నా నిలువ నీడ ఉండదు,వర్షం పడితే తడవాల్సిందే.కారణం అవసరం ఉన్న చోట కాకుండా ఊరి అవతల అర కిలోమీటర్ దూరంలో సర్వీసు రోడ్డుపై బస్ షెల్టర్‌ను నిర్మించడం. ఊరికి దూరంగా ఉండడం వల్ల బస్ షెల్టర్లు మందుబాబులకు అడ్డాగా మారాయి. ఇక వృద్ధులకు, మహిళా ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండకు మాడి, వానకు తడిసి బస్ కోసం వేచి ఉన్నా అన్ని డిపోల బస్సులు నార్సింగిలో ఆగవు. మూడు నాలుగు డిపోల బస్సులు మాత్రమే నిలిచి ప్రయాణికులను ఎక్కించుకుంటాయి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ నుంచి నార్సింగి రావాలన్నా అన్ని బస్సులకు స్టాప్ లేనందువల్ల ఇబ్బంది పడాల్సి వస్తుంది. యువకులు బస్సులు నిలపకపోవడంతో ప్రైవేటు వాహనాలలో ప్రయాణించాల్సి వస్తుందని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తున్నారు. ఒక్క నార్సింగి మండల కేంద్రంలోనే ఏడు వేల పై చిలుకు ఓట్లు ఉన్నా, జనాభా అధికంగా ఉన్నా సమస్యను పరిష్కరించే నాథుడే లేడని వాపోతున్నారు. మండలం ఏర్పడిన కొత్తలో బస్ స్టాండ్ నిర్మాణం జరుగుతుందని చెప్పారని అవి వట్టి మాటలు గానే మిగిలి పోయాయని అంటున్నారు.సంబంధిత అధికారులు స్పందించి అన్ని డిపోల బస్సులు నిలిపేటట్టు చేయాలని అలాగే బస్ షెల్టర్ నిర్మించాలని తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




బస్సుల కోసం రోడ్డుపైనే ఎండలో ప్రయాణికుల పడిగాపులు




నిరుపయోగంగా సర్వీసు రోడ్డుపై బస్‌షెల్టర్



నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తున్న అధికారులు

'వార్త'కు స్పందన

## కరెంట్ తీగల సమస్యను పరిష్కరించిన అధికారులు

**హుస్నాబాద్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామంలోగల ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కిందికి వాలిన కరెంట్ తీగల కారణంగా భారీ వాహనాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని 'ప్రభాతవార్త'లో ప్రచురితమైన 'వార్త'కు అధికారులు స్పందించారు. శనివారం విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, అక్కడ కొత్తగా కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి కిందికి వాలిన తీగలను సరిచేసి సమస్యను పరిష్కరించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులకు సర్పంచ్ తోడేటి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని సమస్యను త్వరగా పరిష్కరించినందుకు వారికి అభినందనలు తెలిపారు. స్థానికులు సమస్య పరిష్కారమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# నూనె ధరలు పైపైకి..

**కిలో రూ. 170 చేరిన పల్లి సన్‌ఫ్లవర్ ఆయిల్....**

**గత నెలకంటే రూ. 20 నుంచి రూ. 30 పెరుగుదల..**

**యుద్ధం సాకుతో సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ..**

**ఆందోళనలో సామాన్య ప్రజలు..**

**నారాయణఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త :** నిత్యావసర సరుకులలో ప్రధానమైన వంట నూనె ధరలు పైకి పెరగడంతో సామాన్య ప్రజలపై మోయలేనంత భారం పడుతుంది. గతంలో ఉన్న ధర కంటే ప్రస్తుతం కిలో ప్యాకెట్ రూ. 30 పెరిగింది. 20 రోజుల క్రితమే పామ్ ఆయిల్, ఫ్రీడమ్‌ఆయిల్, పల్లి నూనె పెరిగి పోయాయి.ప్రస్తుతం ఇరాక్,ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో దాన్ని ఆసరా తీసుకొని హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు వంటలు అమాంతంగా పెంచేశారు. ఈ క్రమంలో హోల్‌సేల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ ధరలను పెంచుతూ పోతున్నారు. జిల్లా అంతట వంటనూనెల పరిస్థితి ఇలాగే ఉంది. ఇదిలాఉండగా నారాయఖేడ్ డివిజన్లో హోల్‌సేల్ డీలర్లు సిండికేట్‌గా మారి గత నెలలో పామాయిల్ ప్యాకెట్ ధర రూ. 132 ఉంటే ప్రస్తుతం రూ. 140 చేరింది. గత నెలలో కిలా నూనెలపై ఉండగా ప్రస్తుతం 167 వేరుశనగ పల్లి నూనె గతంలో 150 ఉండగా ప్రస్తుతం 170 పెరిగింది. హోల్సేల్ డీలర్లు సిండికేట్గా మారి దీంతో హోల్సేల్ వ్యాపారులు ఇష్టరాజంగా ధరలు పెడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం శుభకార్యాలు సీజన్ కావడంతో పాటు ఉగాది, రంజాన్ పండుగల పరిధిలో నేపథ్యంలో వంట నూనె ధరలు పెరగడంతో వినియోగదారులు ఇబ్బంది పడాల్సి వస్తుంది.రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారాలు అంటున్నారు సంబంధిత అధికారులు స్పందించి వంటలను ధరలు తగ్గించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ముగిసిన కాశీ విశ్వేశ్వరస్వామి ఉత్సవాలు

**చౌటకూరు, మార్చి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఉత్సవాలు శనివారంతో ముగిసాయి, ఉత్సవాలు ముగింపు రోజైన శనివారం ఆలయ ఆవరణలో ఉదయం గోపాల కాల్వలు, మధ్యాహ్నం 3 గంటల నుంచి పాచి బండ్లు తిరిగాయి. ఆలయ ఆవరణలో శివసత్తులతో పాటు పలువు భక్తులు స్వామిని స్మరిస్తూ అగ్గిగుండాలు తొక్కారు. రాత్రిక అందంగా అలంకరించిన రథమును గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ ఆలయానికిచేరుకుని ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు.



చౌటకూరులో కాశీ విశ్వేశ్వరస్వామి ఉత్సవాల్లో అగ్గితొక్కుతున్న భక్తులు

## బైక్ చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** పోలీసు ఠాణా ఆవరణలో ద్విచక్ర వాహనాన్ని ఆపి ఫిర్యాదు చేసి వచ్చే లోపు చోరీకి గురైన ద్విచక్ర వాహనాన్ని జహీరాబాద్ పోలీసులు రెండు రోజుల్లోనే పట్టుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన జహీరాద్ పట్టణంలో జరిగింది.పట్టణ ఎస్ఐ కె.వినయ్‌కుమార్ కథనం ప్రకారం...పట్టణంలోని బాబుమోహన్ కాలనీకి చెందిన నడిమిదొడ్డి వినోద్(22) తన ఫోన్ పోయిందని పట్టణ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేసేందుకు నెల 7వ తేదీన ఠాణాకు తనకు చెందిన ద్విచక్ర వాహనం (టిజి 15ఏ 9672)పై వాహనాన్ని పార్క్ చేసి హడావిడిలో మోటారు సైకిల్ తాళాన్ని స్కూటీకే ఉంచి పోలీసు స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదుచేసి తిరిగి వచ్చే చూసే సరికి స్కూటీ కనపడలేదు. వాహనం కోసం వెతికినా దొరకకపోవడంతో ఈనెల 19న ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి సిసిటివి దృశ్యాలను పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని శనివారం ఉదయం పాత ఆర్‌టిఓ చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలించారు. తమ వాహనాలను పార్క్ చేసే సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వాహనాలకు తప్పనిసరిగా డబుల్ లాక్ లేదా అలారం సిస్టమ్‌ను అమర్చుకోవాలని ఎస్ఐ వినయ్‌కుమార్ సూచించారు.



పోలీసుల అదుపులో బైక్ దొంగలించిన వ్యక్తి

## వైభవంగా ఎల్లమ్మతల్లి కళ్యాణోత్సవం



అర్జున్‌రావును సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

**ఆమనగల్లు, మార్చి 21, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలోని ఎల్లమ్మతల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవం అంగరంగవైభవంగా సాగింది. మూడురోజుల పాటు నిర్వహించిన వార్షిక ఉత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరైనారు. ఆలయ నిర్వాహకులు లాలయ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు కన్నులపండువగా జరగగా, గ్రామ భక్తులతోపాటు ఇతర ప్రాంతాల భక్తులు హాజరై అమ్మవారి కళ్యాణాన్ని తిలకించారు. ఎల్లమ్మతల్లి ఆలయ వార్షిక వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. చివరిరోజు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, ఎంపిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు దోనాదుల కుమార్, గ్రామసర్పంచు వెంకటయ్యతోపాటు పలువురు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ తరపున వీరిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ అధ్యక్షులుగా రాయిల శ్రావణ్‌కుమార్‌గుప్తా



ఆలయ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్‌గుప్తాని సన్మానిస్తున్న గ్రామస్థులు

**కీసర, మార్చి 21, ప్రభాతవార్త:**
కీసర శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నూతన అధ్యక్షులుగా రాయిల శ్రావణ్‌కుమార్‌గుప్తా ఎన్నికయ్యారు. శనివారం ఆలయంలో నిర్వహించిన సమావేశంలో గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఆనబోయిన జంగయ్య, గౌరవ అధ్యక్షులుగా గుర్రం మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా శీలం శ్రీనివాస్, బండారి శంకర్‌గౌడ్, చినింగణి బాలరాజు, కనబోయిన రమేష్, మిట్టపల్లి రాఘవేందర్‌గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా పిన్నింటి క్రిష్ణారెడ్డి, గోరంటి ప్రవీణ్, మెట్టు సతీష్‌యాదవ్, సుమన్ బన్నీ, జూపల్లి చంద్రయ్య, కోశాధికారి జూపల్లి రవీందర్, కార్యవర్గసభ్యులు మెట్టు పరమేష్‌యాదవ్, చినింగణి సుధాకర్, అల్లాదుర్గం ఆంజనేయులు, పన్నాల బుచ్చిరెడ్డి, వెంకటేష్‌యాదవ్, అల్లాదుర్గం ఆంజనేయులు, వెంకటేష్, సలహాదారులుగా నాయకపు వెంకటేష్, పన్నాల బుచ్చిరెడ్డి, వెంకటేష్‌యాదవ్, పన్నాల సుధాకర్‌రెడ్డి, బెలిదె రమేష్‌గుప్తా, మచ్చాని జంగయ్యయాదవ్, పెద్దమచ్చాని జంగయ్యయాదవ్, నల్ల వెంకట్‌రెడ్డి, శీలం మల్లేష్, అంజిరెడ్డి, మెట్టు మహేందర్‌యాదవ్, జూపల్లి అశోక్, మదూరి రవీందర్, కర్రె గణేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**-ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్**



ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, మార్చి 21, ప్రభాతవార్త:**
హకీంపేట్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కావటంతో లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ ప్రారంభించి వారితో గృహప్రవేశం చేయించారు. శనివారం శామీర్ పేట మండలంలోని హకీంపేట్‌లో ఇందిరమ్మ ఇంటినిర్మాణం పూర్తికావటంతో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు వజ్జల కళావతి యాదగిరి దంపతులు నిర్మించుకున్న ఇంటికి ప్రభుత్వం 5లక్షల రూపాయలు మంజూరు చేయటంతో నిర్మాణ పనులు పూర్తిచేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ బి. నర్సింలుయాదవ్, ఇందిరమ్మ కమిటీసభ్యులు ఆర్.శ్రీనివాస్‌యాదవ్, వి. శశాంత్‌ల ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమం జరిగింది. దీనిలో వారితో పాటు అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, అల్వాల్‌సొసైటీ మాజీ డైరక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి.బాల్‌రాజ్, ఎండి జాఫర్, ఎం.బిక్షపతి, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శశిధర్‌రెడ్డి, నాయకులు పాండు, నక్క మల్లేశ్‌గౌడ్, కె.వెంకటేశ, కీసరి బానుచందర్‌లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జంప్ జిలానీల పర్వం



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచి అశోక్

**నందిగామ, మార్చి 21, ప్రభాతవార్త:**
ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నచ్చి కాంగ్రెస్‌లో ప్రతిపక్షపార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు చేరుతున్నారు. నందిగామ మండలం వెంకమ్మగూడ బిఆర్ఎస్ సర్పంచి గొర్లపల్లి అశోక్, ఉపసర్పంచి వడ్డే యాదయ్య, వార్డుసభ్యులు సునీతరాజు, స్వప్నవిజయ్, సుశీలరవి, వేణప్ప, మాలనర్సింలు, వడ్డే శీను, వేణుగోపాల్, మాజీ కోఆప్షన్ సభ్యులు వడ్డే నారాయణ, రాజయ్యతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. రంగాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచి గోవు అంజమ్మ, ఉపసర్పంచి బసవరాజ్‌తోపాటు 6మంది వార్డుసభ్యులు, యువకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండలంలో మరికొంతమంది సర్పంచులు, వారి అనుచరగణంతో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తాలు ఖరారు చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం.

## సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచి, ఉపసర్పంచి

**చేవెళ్ల, మార్చి 21, ప్రభాతవార్త:**
చేవెళ్ల మండలపరిధిలోని ఎన్కేపల్లిగ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సిసిరోడ్డును ప్రారంభించిన సర్పంచి బొమ్మిడి మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో రోడ్లు వేయించుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సర్పంచి అన్నారు కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, నాయకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**-మసీద్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు**
**-శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు**



నాగారంలో శుభాకాంక్షలు తెలుపుతున్న చంద్రారెడ్డి



మోత్కుపల్లిలో ఈద్గావద్ద ప్రార్థనలో సర్పంచ్ తదితరులు



కంకల్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



మసీదు వద్ద ముస్లింలు



ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు



చీఫ్ విప్ మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు



పరిగిలో రంజాన్ వేడుకలు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మహేష్‌రెడ్డి



పరిగిలో రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**నాగారంలో...**

**కీసర, మార్చి 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం జామియా మసీదులో రంజాన్ సందర్భంగా శనివారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్‌నాయకులు గూడూరు ఆంజనేయులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు జాంగీర్, అంజద్‌భాయ్, మహమద్, జలీల్ పాషా, జలీల్‌బాయ్, గౌస్, మెహరాజ్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడలో...**

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 21, ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో రంజాన్‌ను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోగల మసీద్, ఈద్గాలవద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందువులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయాపార్టీల నాయకులు పాల్గొన్నారు.

**మోత్కుపల్లిలో...**

**కోట్‌పల్లి, మార్చి 21, ప్రభాతవార్త;**
వికారాబాద్‌జిల్లా కోట్‌పల్లి మండలపరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో రంజాన్ సందర్భంగా ముస్లింలు గ్రామంలోని ఈద్గావద్ద నిర్వహించిన సాముహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మోత్కుపల్లి గ్రామ సర్పంచి బైండ్ల అమృతమ్మ నారాయణ, ఉపసర్పంచి పి. మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బి. ప్రభాకర్‌రెడ్డి, కోట్‌పల్లి కానిస్టేబుల్ రఘురాం, ముస్తాక్, అజార్, ఫక్రొద్దీన్, సాదత్, సర్దార్, అమీర్‌పటేల్, ఖాజా, హైమాద్, తదితరులు పాల్గొన్నారు.
కోట్‌పల్లి మండలకేంద్రంతో పాటు జిన్నారం, కరీంపూర్, రాంపూర్, బార్వాద్, ఎన్నారం, ఓగ్లాపూర్, ఇందోల్, కొత్తపల్లి, తదితరగ్రామాలల్లో ముస్లింలు తమతమ గ్రామాల్లోని ఈద్గాలవద్ద ప్రత్యేకప్రార్థనలు చేశారు.

**పూడూరులో...**

**పూడూరు, మార్చి 21, ప్రభాతవార్త:**
పూడూరు మండలంపరిధిలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు రంజాన్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గాలకు వెళ్లి మతగురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా పూడూరు, చెన్‌గోముల్, మన్నెగూడ, కడ్మూరు, కంకల్, పెద్ద ఉమ్మెంతాల్, రాకంచెర్ల, మేడిపల్లి, కలాన్, మంచన్‌పల్లి, నిజాంనేట్, మేడిపల్లి, తుర్క ఎన్కెపల్లి, అంగడి చిట్టంపల్లి తదితర గ్రామాల్లో ఈద్గాలయందు ప్రార్థనలు చేసిన అనంతరం హిందువులు, ముస్లింలు కులమతాలకు అతీతంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**మాడ్గుల మండలంలో...**

**మాడ్గుల, మార్చి 21, ప్రభాతవార్త:**
రంజాన్ పండుగను మండలంలోని అర్కపల్లి, ఇర్విన్, మాడ్గుల, అందుగుల తదితరగ్రామాల్లో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మసీదుల వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లుచేసి, సాముహిక నమాజ్ నిర్వహించారు. పేదలకు జకాత్, ఫిత్రా రూపంలో సహాయం అందించి సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని చోట్ల ఇఫ్తార్ విందులు ఏర్పాటుచేసి, అన్నివర్గాల ప్రజలను ఆహ్వానించారు. గ్రామాల్లో శాంతి, సౌహార్ద వాతావరణంలో రంజాన్ వేడుకలు జరగడం విశేషం. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**మోమిన్‌పేట్‌లో...**

**మోమిన్‌పేట్, మార్చి 21, ప్రభాతవార్త:**
రంజాన్ పండుగను మోమిన్‌పేట మండల కేంద్రంతో పాటు అన్నిగ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో కులమతాలకతీతంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**రంజాన్ వేడుకల్లో చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి...**

**పెద్దేముల్, మార్చి 21, ప్రభాతవార్త:**
రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ముస్లింలకు ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్నం మహేందర్‌రెడ్డిని ముస్లింలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ గౌస్, ఉపాధ్యాక్షులు మౌలానా, ఉపసర్పంచి మోహిద్, వార్డుసభ్యులు ధన్‌రాజ్, గ్రామపెద్దలు వహిద్, మైపూస్, రషీద్, మంజూర్, కచ్చి అవేజ్, ఆయ్యాజ్, అక్రమ్, ఫిరోజ్, యాలటి శ్రీనివాస్, ఎల్లప్ప, రెగొండి రాములు, యాసని రమేష్, హకింప్యాట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఛౌడపూర్‌లో...**

**ఛౌడపూర్, మార్చి 21, ప్రభాతవార్త:**
రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అశోక్‌కుమార్, సర్పంచి నవీన్, ఉపాధ్యక్షులు నర్సింహానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, మండల యూత్‌కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాము, గ్రామకమిటీ అధ్యక్షులు గోపాల్, యాదయ్య, మణికంఠ, బాలరాజ్, మోతిలాల్, ముస్లింలు పాల్గొన్నారు.

**పరిగిలో...**

**పరిగి, మార్చి 21, ప్రభాతవార్త:**
పరిగిలో రంజాన్ వేడుకలలో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మహమూద్ అలీ, మీర్ తాహెర్ అలీ, సురేందర్ పలువులు నాయకులు పాల్గొన్నారు.

**రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి...**
రంజాన్ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి వేడుకలలో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

## నిధుల కేటాయింపుపై హర్షం వ్యక్తం



మాట్లాడుతూన్న దండు శ్రీనివాస్‌గౌడ్

**మాడ్గుల, మార్చి 21, ప్రభాతవార్త:**
నాగర్‌కర్నూల్ జిల్లా చారగొండమండలంలోని శిర్సనగండ్ల సీతారామచంద్ర స్వామి ఆలయానికి రాష్ట్రప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు కేటాయించినందుకు శ్రీరామదండు రాష్ట్ర అధ్యక్షుడు దండు శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయ అభివృద్ధికి బాధ్యతలు చేపట్టి ఆలయానికి నిధులు కేటాయించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ నిర్ణయం స్థానిక భక్తుల ఆశలను నెరవేర్చిందని తెలిపారు. సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మినీభద్రాద్రిగా అభివృద్ధిచేయాలనే లక్ష్యంతో రూ.500కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి స్వయంగా ప్రత్యేక పర్యటన చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిధులతో ఆలయ పరిసరప్రాంతాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల విస్తరణ జరిగే అవకాశం ఉందని, ఇది ప్రాంతీయాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

## నేడు రైతుభరోసా నిధుల విడుదలపై వీడియో కాన్ఫరెన్స్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 21, ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయాగ్రామాలలోగల రైతువేదికలలో ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ప్రత్యక్షప్రసారం వస్తుందని మండల వ్యవసాయాధికారి రాజేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుభరోసా నిధులవిడుదల, ఆయిల్‌పామ్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు వీక్షించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు మండలంలోని పెద్దఎల్కిచర్ల, ఎదిర, చౌదరిగూడ రైతువేదికల ద్వారా వీక్షించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అన్నిగ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.

## స్వయంసహాయ సంఘాల భవననిర్మాణానికి భూమిపూజ



మహిళాభవనానికి భూమిపూజ చేస్తున్న సర్పంచి ఇమ్మడి మహేష్

**తలకొండపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండలపరిధిలోని వెంకటరావుపేట్‌గ్రామంలో స్వయంసహాయ సంఘాల భవననిర్మాణానికి సర్పంచి ఇమ్మడి మహేష్ భూమిపూజ చేశారు. శనివారం వెంకట్రావుపేట్ సర్పంచి ఉమ్మడి మహేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సభ్యులు, స్వయంసహాయక సంఘాల సభ్యులందరితో కలిసి భవననిర్మాణాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళాసంఘాల వారికి భవనం లేకపోవడంతో, మహిళాసమావేశాలకు, అనేక ఇబ్బందులకు గురయ్యేవారని, వారి అవసరంనిమిత్తం స్వయం సహాయ సంఘాలకు భవనానికి త్వరలో నిర్మాణం పూర్తిచేసి వారికి సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచి పోలే ప్రశాంతి, మాజీసర్పంచి కించ హైమావతిరమేష్, బుక్‌కీపర్ గాజుల అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ కంభంపాటి సత్యం, సభ్యులు గువ్వ శంకరయ్య, కానుగుల భాగ్యమ్మ, ముక్తాల సంతోష, బలగం యాదమ్మ, చప్పిడి హుస్సేన్, గోర్ల లింగంతోపాటు మహిళాసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

**-విద్యుత్ ఏఈ వెంకటేష్**

**మోమిన్‌పేట్, మార్చి 21, ప్రభాతవార్త:**
వికారాబాద్ విద్యుత్ డిఈ సంజీవి, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నేడు మోమిన్‌పేట్, మర్పల్లి మండలాలలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అనగా రెండుగంటల పాటు 765కెవి బీదర్, మహేశ్వరం కొత్త లైన్ సరఫరా స్ట్రింగింగ్ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కనుక మోమిన్ పేట్, మర్పల్లి మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సహకరించగలరని ఏఈ కోరారు.

## బడ్జెట్ కేటాయింపుల్లో బిసిలకు తీరని అన్యాయం

**-56శాతానికి పైగా ఉన్న బిసిలకు 3.4శాతం నిధులా..?**
**-ఇదెక్కడి న్యాయం..?..**
**-అప్పులేమో బిసిలకు సంపదేమో అగ్రవర్ణాలకా..?**

**తలకొండపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో బిసిలకు తీరని అన్యాయం జరిగిందని తలకొండపల్లి బిసి సంక్షేమసంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం 3,24,234 లక్షల కోట్ల బడ్జెట్‌లో 56శాతానికి పైగా ఉన్న బిసిలకు కేవలం 3.8శాతం నిధులు కేటాయించి బిసిల గొంతుకోసి తీరని అన్యాయం చేశారన్నారు. కనీసం బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం శూన్యంగా మారిందన్నారు. అప్పులేమో బిసిలకు సంపదేమో అగ్రవర్ణాలకా అని ప్రశ్నించారు. ఇప్పటికే గ్లోబలైజేషన్, లిబరైజేషన్ మార్పులతర్వాత పెద్ద ఎత్తున యాంత్రీకరణ జరగడంతో పెద్ద పరిశ్రమలు, కంపెనీలు రావడంతో చేతివృత్తులు కులవృత్తులు దెబ్బతిన్నకారణంగా బిసిల బ్రతుకులు రోడ్ల పాలవుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం మేల్కొని 40వేల కోట్లు కేటాయించి బిసిలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అంతే కాకుండా 30వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టి అమలుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి: ఎస్ఎఫ్ఐ



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**పరిగి, మార్చి 21, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యారంగానికి మొండిచేయి చూపించిందని పరిగి డివిజన్ అధ్యక్షులు శివశంకర్, కార్యదర్శి కలీమ్ మండిపడ్డారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ.. ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో భారీహామీలు అని గొప్పపదజాలం వినిపించినా క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదన్నారు. ప్రభుత్వం వాస్తవంగా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. మొత్తం రూ.3,24,234 కోట్ల బడ్జెట్ విద్యకు కేవలం రూ.26,674కోట్లు(8.22) మాత్రమే కేటాయించడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో సుమీర్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బానోరి లింగంగౌడ్ వర్ధంతి

**చేవెళ్ల, మార్చి 21, ప్రభాతవార్త:**
సిపిఐ నాయకుడు బానోరి లింగంగౌడ్ 25వ వర్ధంతి మొయినాబాద్ మండలంలోని తోలుకట్టలోని స్థూపం దగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ప్రభులింగం, చేవెళ్ల కాంగ్రెస్ లేబర్‌సెల్ జనరల్ సెక్రెటరీ, ఆయన కుమారుడు శివశంకర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆశయాల కోసం అనునిత్యం బడుగు, బలహీన వర్గాలకోసం పెత్తందార్ల పైన పోరాటం చేసిన నాయకుడు కామ్రేడ్ లింగంగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంగౌడ్ సతీమణి అనసూయలింగం కుమారులు రాజు, ఇంద్రసేనతోపాటు ఆనాటి ఆయన మిత్రులు వెంకటయ్య, మల్లేష్, శ్రీనివాస్, బుచ్చయ్య, శ్రీశైలంగౌడ్, సాకలి కిష్టయ్య, వెంకటయ్య, శంకరయ్య, దాసరి శ్రీనివాస్, బోడ వెంకటయ్య, టిఆర్ఎస్ మండల నాయకుడు బిక్షపతి, కావలి సురేష్, ఎండి జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలన దేశానికే ఆదర్శం

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, మార్చి21, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన అన్నివర్గాల ప్రజల మెప్పు పొందుతుందని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని గుడితండాలో కవిత రవిందర్‌నాయక్‌కు చెందిన ఇందిరమ్మ ఇంటినిర్మాణం పూర్తికావడంతో శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఒడిదుడుకులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రగతిని సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇళ్ళు పేదలకు వరంలా మారాయన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రూ.5లక్షల నిధులతో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో మేడిగడ్డతండా సర్పంచి రాజేశ్వరి మల్లేశ్‌నాయక్, ఉపసర్పంచి విజయ్ రాథోడ్, మాజీసర్పంచి అంబర్‌సింగ్, వార్డుసభ్యులు ప్రేమలత, సీతారం, మల్లేశ్, తావుర్య, నాయకులు దేవా, శ్రీను, హర్య తదితరులు ఉన్నారు.




ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్ టౌన్, మార్చి 21 (ప్రభాతవార్త):** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న, శనిగలు, పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాలను నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. త్వరలోనే రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించే కార్యక్రమానికి రైతులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత కెసిఆర్‌దే

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ముస్లింల అభివృద్ధికి కృషి చేశారని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని గజ్వేల్, ప్రజ్ఞాపూర్‌లోని ఈద్గాల వద్ద ముస్లింలను కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అబద్దాల పునాధుల మీద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు చేసింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంగిశెట్టి రవీందర్, కళ్యాణ్‌కార్ నర్సింగరావు, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు విరాసత్‌అలీ, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, జకియొద్దీన్, సయ్యద్ యూసుఫొద్దీన్, బొగ్గుల సురేష్, కాముని మురళి, మామిడి శ్రీధర్, రహీం, అజీజ్, జాఫర్‌ఖాన్, రియాజ్, స్వామి, స్వామిచారి, హనుమంత్‌రెడ్డి, పుల్ల బీరయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కిరణ్ కుమార్ విజయం



కిరణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** సిద్దిపేటకు చెందిన అడ్వకేట్ కిరణ్‌కుమార్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించారు. శనివారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఆయన గెలుపు ఖరారైంది. జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ఎన్నికల ఫలితాలు నెల రోజులుగా కొనసాగిన కౌంటింగ్ అనంతరం ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. ఇంతకుముందు నాంపల్లి బార్ అసోసియేషన్‌లో సెక్రటరీగా, అనంతరం అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్ సేవలందించారు. అదేవిధంగా రాష్ట్ర అడ్వకేట్ల ఫెడరేషన్ అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వహించారు. విజయం అనంతరం మాట్లాడిన కిరణ్‌కుమార్ అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సిద్దిపేటకు చెందిన కిరణ్ కుమార్ విజయం సాధించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులు పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ప్రొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మికొమురయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని తమ ప్రొద్దు తిరుగుడు పంటను నేరుగా విక్రయించాలని తెలిపారు. దీంతో రైతులకు సరైన ధర లభించడమే కాకుండా మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యవసాయ అధికారులు, మార్కెట్ యార్డు సిబ్బంది, స్థానిక నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అందని ద్రాక్షలా రాష్ట్ర బడ్జెట్ : బోనగిరి రూపేష్

**బెజ్జంకి, మార్చి 21, ప్రభాతవార్త :**

ఉద్యోగులు, విద్య-వైద్య రంగాలకు సరైన కేటాయింపులు లేవని విమర్శ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజలకు అందని ద్రాక్షలా మారిందని మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, ఇందులో సుమారు రూ.58 వేల కోట్లు లోటు బడ్జెట్‌గా చూపించారని తెలిపారు. ఈ బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు సంబంధించి గత బడ్జెట్‌తో పోలిస్తే కొంచెం అదనపు నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. అలాగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక దృష్టి పెట్టలేదని, వారికి సంబంధించిన కొత్త ప్రతిపాదనలు కూడా బడ్జెట్‌లో లేవని విమర్శించారు. అదేవిధంగా గత ఏడాది బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్లకోసం రూ.14 వేల కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేవలం రూ.7 వేల కోట్లు మాత్రమే కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఈ బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చలేదని, పలు వర్గాలను నిరాశకు గురిచేసిందని బోనగిరి రూపేష్ పేర్కొన్నారు.



మాజీ ఎమ్మెల్సీకి రంజాన్ శుభాకాంక్షలు హరీష్‌రావు



మర్కుక్‌లో మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నెంటూర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లీంలు



దుద్దెడ ఈద్గ వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు

# సిద్దిపేట జిల్లాలో ఘనంగా రంజాన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలోని ఆయా గ్రామాల్లో,పట్టణాల్లో ముస్లింలు శనివారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఈద్గాల్లో, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పండగ పురస్కరించుకొని మసీదులు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పట్టణంలో ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి సాజిద్‌పూర, ఎక్బాల్‌మినార్, కమాన్‌రోడ్డు, చర్వాదాన్ వీధుల్లోని మసీదులకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం కుల మతాలకు అతీతంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మెదక్ రోడ్డులోని ఎక్బాల్ మినార్ మసీదు వద్ద మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మాజీ సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొ ండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సి లర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ముస్లింల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టాం

### హరీష్‌రావు

పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు రంజాన్ పర్వదినం సందర్భంగా మెదక్ రోడ్డులోని ఈద్గా వద్ద ముస్లిం సోదరలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. ప్రపంప వ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అన్నారు. దేశంలోనే తొలి షాదీఖానా సిద్దిపేటలో నిర్మించుకున్నామన్నారు. సిద్దిపేటలో ముస్లింల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.

### చిన్నకోడూరు మండలాల్లో...

**కొమురవెల్లి/చిన్నకోడూరు/మిర్‌దొడ్డి/నంగునూరు, మార్చి 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నకోడూరు, గోనెపల్లి, ఇబ్రహీంనగర్, పెద్దకోడూరు, తదితర గ్రామాల్లో శనివారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గాలు,మసీదులను అందంగా అలంకరించి నూతన వస్త్రాలు ధరంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ చిన్నకోడూరులో ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంలు తెలిపారు. అలాగే మండల పరిధిలోని అయా గ్రామాల్లో సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసీలు మసీదుల వద్ద ముస్లింలకు ర ంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### మిర్‌దొడ్డి మండలంలో...

రంజాన్ పండగను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు.మిరుదొడ్డి, భూంపల్లి అక్బర్‌పేట మండలాల్లోని ధర్మారం, లక్ష్మినగర్, మిర్‌దొడ్డి, కొండాపూర్, అందె, అల్వాల, చెప్యాల, మల్లుపల్లి, రుద్రారం, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, ఖాజీపూర్, బేగంపేట, భూంపల్లి, అక్బర్‌పేట, మోతె, కాసులాబాద్ గ్రామాల్లో ముస్లింలు ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సర్పంచ్‌లు, ముస్లిలంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### నంగునూరు మండలంలో...

రంజాన్ పండగ సందర్భంగా మండలపరిధిలోని పాలమాకుల, రాజగోపాల్‌పేట, నంగునూరు, అక్కెన్నపల్లి, తదితర గ్రామాల్లో శనివారం ముస్లిములు కొత్త బట్టలు ధరించి ఉదయం ఈద్గాల వద్ద ప్రార్థనలు జరిపారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాలు, మసీదులను రంగు,రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### కొమురవెల్లి మండలంలో...

కొమురవెల్లి మండల పరిధిలోని అయా గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలవద్ద ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు ముస్లింలకు శుభాకంక్షలు తెలిపారు.

### మర్కుక్ మండలంలో...

**మర్కుక్, మార్చి 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట, కర్కపట్ల, కాశిరెడ్డిపల్లి, ఎర్రవల్లి, మర్కుక్, పాములపర్తి, పాతూరు, ఇప్పలగూడెంతోపాటు పలు గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి ఈద్గాలు, మసీదుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో దామరకుంట మసీద్ ఇమామ్‌సాహెబ్, సదర్‌రసూల్, జనరల్ సెక్రటరీ మహ్మద్‌హుస్సేన్, మదార్, యాసిన్ ఖలీల్, లతీఫ్, ఖాదర్, రఫీక్, రషీద్, అప్సర్, అన్వర్ పాల్గొన్నారు.

### వర్గల్ మండలంలో...

**వర్గల్, మార్చి 21 (ప్రభాతవార్త):** మండలకేంద్రమైన వర్గల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం రంజాన్ పండుగను ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లో...

**కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లోని దుద్దెడ, మర్పడ్గ, సిర్సనగండ్ల, కొండపాక, బందారం, అంకిరెడ్డిపల్లి, లకుడారం, మాత్‌పల్లి, మంగోల్, తిమ్మారెడ్డిపల్లి, తిప్పారం, కుకునూరుపల్లి, చిన్నకిష్టాపూర్, రాయవరం తదితర గ్రామాల్లో ముస్లింలు శనివారం రంజాన్‌పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం తలస్నానంచేసి కొత్త బట్టలు వేసుకొని ఈద్గాల వద్ద నమాజ్‌లు చేశారు. అనంతరం ఒకరికొకరు అలాయ్ బలాయ్ తీసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు చెప్పుకుంటు సంతోషంగా గడిపారు. గత 30 రోజుల క్రితం ప్రారంభించిన కఠిన ఉపవాస దీక్షలను ఈరోజుతో ముగించారు.

## తుక్కాపూర్‌లో సిసి రోడ్ల పనులకు శ్రీకారం

**తొగుట, మార్చి 21, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తొగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. గ్రామాల్లో రహదారులు, కాలువలు, తాగునీటి వంటి అవసరాలను తీర్చేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.అనంతరం గ్రామానికి చెందిన చిక్కుడు ఉప్పలయ్యకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. కొత్త ఇంటిలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మాష్టి కళావతి స్వామి, ఏఎంసీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి, గొడుగు మురళి, ఉలింగల సాయికుమార్, బర్రింకల స్వామి, చిలువేరి రాంరెడ్డి, నిరంజన్ రెడ్డి, బండారి రమేష్ గౌడ్, భరత్ తేజతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెనుకబడిన తండాల అభివృద్ధే లక్ష్యం సర్పంచ్

**అక్కన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలో తండాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గ్రామ సర్పంచ్ డాక్టర్ తిరుపతినాయక్ స్పష్టం చేశారు. శనివారం ఆత్మకమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్యతోకలిసి మాట్లాడుతూ తండాలలో తాగునీరు, పారిశుధ్యం, స్ట్రీట్ లైట్లు, పచ్చదనం, ఆరోగ్యం, రోడ్లు, రైతులకు సహాయం, యువకులకు ఉపాధి, విద్య ప్రోత్సాహం, ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి సామాన్యుడికి పెన్షన్ మంజూరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి అడ్డు పడే వారిని సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలకు అందరూ సహకరించాలన్నారు. పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలోని తాళ్ల తండాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వనిత, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జుమ్లా నాయక్, మాజీ సర్పంచ్ మార్క్ తిరుపతి, నాయకులు రాజు నాయక్, రెడ్డి నాయక్, బక్కులు నాయక్, మంక్తు నాయక్, హేమా నాయక్, రంగ నాయక్, శివ నాయక్, రాకేశ్, మహిళా సంఘ సభ్యులు మరియు తండా వాసులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త):**

మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు ఈద్గాల వద్ద ముస్లీం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మైనార్టీల సంక్షేమం కోసం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మైనార్టీలకు సముచిత స్థానం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, వివిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.షరీఫ్, బెజుగామ శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, నాచారం మాజీ డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్, గోపిశెట్టి అశోక్‌కుమార్, మామిడి సురేష్‌గౌడ్, పెర్క నాగరాజు, చీర్ల కృష్ణ, కుర్రె కరుణాకర్‌రెడ్డి, అరునోజి శ్రీనివాస్‌చారి, నాగరాజుగౌడ్, రఫీ, గుండు మల్లేశం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతతకు నిలయాలు దేవాలయాలు

### మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

**హవేళీఘనపూర్, మార్చి 21,ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతతకు నిలయాలు దేవాలయాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. శనివారం మండల పరిధి కూచన్‌పల్లిలోని కూచాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారి గోపాల్ వేద మంత్రోచ్చరణాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేవాలయాలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు తార్కాణాలని, తరుచూ దేవాలయాలని సందర్శించడానికి కొంత సమయం కేటాయించాలని ఆయన సూచించారు. అనంతరం రేణుకమాత దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశురామ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో కార్మిక వర్గానికి మొండి చేయి

### బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు జుబేర్ అహ్మద్

**మెదక్, మార్చి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 27 బడ్జెట్‌లో కార్మిక వర్గానికి మొండిచేయి చూపారని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు జుబేర్ అహ్మద్ అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేకహామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధులు కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయి అని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు జరగలేదని ఆశలకు అంగన్‌వాడిలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.18వేల చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు వివోఏలకు, ఆర్పిలకు రూ.10 వేలు చొప్పున మున్సిపల్ కార్మికులకు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు 24 వేల రూపాయల చొప్పున అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఆటో కార్మికులకు పదివేల రూపాయల భృతి ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన బడ్జెట్ కేటాయింపులు లేకుండా వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఒకపక్క కార్మికులు తమ వేతనాల కోసం సమ్మెలో జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా రంజాన్...

**పాపన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త :**

పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఇందులో భాగంగా పాపన్నపేట యూసఫ్పేట్ ,అరికెల, కుర్తివాడ, కొత్తపల్లి బాచారం మిన్పూర్ రామతీర్థం మల్లంపేట్ తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు, ఇందులో భాగంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే ఈద్గాలలోకి వెళ్లి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు అనంతరం ఒకరికొకరు కలుసుకుని ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



పాపన్నపేటలో ప్రార్థన నిర్వహిస్తున్న ముస్లింలు

# మున్సిపల్ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు సాధించాం

### మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న తూంకుంట నర్సా రెడ్డి

**గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త):** ఇటీవల జరిగిన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు సాధించినట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రాజు శనివారం వివిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ షరీఫ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ స్వల్ప తేడాలతో మున్సిపల్ పీఠాన్ని కోల్పోగా, బిఆర్ఎస్ అభ్యర్థులకు ధీటుగా ఆర్థిక వనరులు సమకూర్చలేకపోయినట్లు చెప్పారు. కష్టపడిన కార్యకర్తలకే ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వగా, ఓడిన అభ్యర్థులకు పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువగా, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకుంటామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుండగా, మరో 20 ఏళ్లవరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఢోకాలేదని తెలిపారు. ఇప్పటి వరకు రూ.కోటికి పైగా వేతనం, ఇతర అలవెన్సులు పొందిన కెసిఆర్‌ను ప్రజలు అసహ్యించుకుంటుండగా, అవినీతి, అక్రమాలకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నేతలు జైలుకెళ్లడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కొల్లూరి సత్యం, కొండ పోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, బెజగామ శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, నాచారం మాజీ డైరెక్టర్ మామిడి నరేష్ గౌడ్, గోపిశెట్టి అశోక్‌కుమార్, మామిడి సురేష్ గౌడ్, పెర్క నాగరాజు, చీర్ల కృష్ణ, కుర్రె కరుణాకర్‌రెడ్డి, అరుణోజి శ్రీనివాస్‌చారి, నాగరాజుగౌడ్, రఫీ, గుండు మల్లేశం, రాంబాబు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హుస్నాబాద్ లక్ష్యంగా ముందడుగు

### మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి

**హుస్నాబాద్ టౌన్, మార్చి 21, ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 4వ వార్డులో చెత్త విభజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, నిల్వఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇంటి వద్దే తడి చెత్తతో ఎరువు తయారు చేసుకుని, ఆ ఎరువును ఇంటి వద్ద ఉన్న మొక్కలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. చెత్తను వేరు చేసే బాధ్యత ప్రతి ఇంటి యజమానులదేనని, హుస్నాబాద్‌ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజలందరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ పిల్లి తిరుపతి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, ఆర్‌పి శోభ, జవాన్ సారయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మవద్దు : ఎమ్మెల్యే

**బెజ్జంకి, మార్చి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్యాక్స్ ఆధ్వర్యంలో మక్కలు, పొద్దుతిరుగుడు పంటల కొనుగోలు కేంద్రాలను మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. పొద్దుతిరుగుడు పంటకు క్వింటాల్‌కు రూ.7721, మొక్కజొన్న పంటకు రూ.2400 కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులను నమ్మి ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని రైతులకు ఆయన సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మంచి లాభాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

## తొగుటలో ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తొగుట, మార్చి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రొద్దుతిరుగుడు పంటకు మద్దతుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. రైతులకు పంటకు కనీస మద్దతు ధర అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని తమ పంటను విక్రయించి లాభాలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాగాల శోభా కొండరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, గంగారెడ్డి, అక్కం స్వామి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పిట్ల సత్తయ్య, గొడుగు జయమ్మ, నర్సింలు, మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సిరివేరు రామిరెడ్డి, బక్కోళ్ల నరసింహారెడ్డి, భరత్ తేజ, మేకల రామస్వామి, రమేష్ గౌడ్, దేవునూరి పోచయ్య, గంట రవీందర్ తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త :** కొండపాక మండల పరిధిలోని గిరాయిపల్లి గ్రామానికి చెందిన అరిగెల చంద్రయ్య గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి పడి నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు అనంతుల ప్రశంత్ రూ॥ 5 వేలను అదే గ్రామస్తుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అంంచారు, అదే విధంగా అదే అ గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి రూ॥ 5 వేలను అర్థిక సహాయంగా అందించారు.

## చౌటకుంట తండాలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**అక్కన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం చౌటకుంట తండాలో శనివారం సర్పంచ్ జాన్‌కుమార్ కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రూ.5 లక్షల నిధులతో 110 మీటర్ల సీసీ రోడ్డు మంజూరు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండా అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య, పంచాయతీరాజ్ టి.ఏ రాజకుమార్ మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కట్కూర్‌లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**అక్కన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో శనివారం రోజున మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను రైతు ఆత్మకమిటీ చైర్మెన్ జంగపల్లి ఐలయ్య, గ్రామ సర్పంచ్ కొడముంజ బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరైన ధరలు అందేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కేంద్రాలకు పంటను విక్రయించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు

### అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ
## రెయిన్‌బో స్కూల్ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

**అమీన్‌పూర్, మార్చి 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని రెయిన్‌బో పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పాఠశాల ఫీజులను ఇష్టానుసారంగా పెంచుతూ.. అదనపు ఖర్చుల పేరుతో తమపై భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాల గేటు ముందు శనివారం ధర్నా చేపట్టారు. స్పోర్ట్స్ డ్రెస్సులు, ఎక్స్‌ట్రా మెటీరియల్స్, యాక్టివిటీ ఫీజుల పేరుతో యాజమాన్యం భారీగా డబ్బులు వసూలు చేస్తోందని తల్లిదండ్రులు మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఒక్కో విద్యార్థిపై సుమారు రూ.20వేల వరకు ఫీజులు పెంచారని వారు ఆరోపించారు. పాత పాఠ్యపుస్తకాలు వాడుకోవడానికి అనుమతించకుండా, కచ్చితంగా కొత్తవే కొనాలని నిబంధనలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట మార్కెట్‌లో రూ.150 నుండి రూ.200 వరకు లభించే పుస్తకాలను, స్కూల్‌లో రూ.400 వరకు అమ్ముతున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఆందోళన సమయంలో ప్రిన్సిపాల్ వచ్చి, ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అయితే, తక్షణమే ఫీజులు తగ్గించకపోతే తమ పిల్లలకు టీసీలు ఇవ్వాలని, తాము వేరే పాఠశాలలో చేర్పించుకుంటామని తల్లిదండ్రులు తెగేసి చెప్పారు. ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించామని, ప్రభుత్వం స్పందించి ఫీజులను నియంత్రించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు ఉందో స్పష్టంగా ప్రదర్శించాలని, పారదర్శకత పాటించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : అర్జున్

**పటాన్‌చెరు, మార్చి 21, ప్రభాతవార్త :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న రెయిన్‌బో ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో మాట్లాడుతూ.. అమీన్‌పూర్ మండలం బీరంగూడలోని రెయిన్‌బో ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేయటం దారుణమన్నారు. అధిక పీజుల వసూళ్లపై తల్లిదండ్రుల ఆందోళనే ఇందుకు నిదర్శనమన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న రెయిన్‌బో స్కూల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే బుక్స్, ట్రాన్స్‌పోర్ట్, ఇతర ఆక్టివిటీస్ పేరుతో డబ్బులు అధికంగా వసూలు చేయడం, అదేవిధంగా పాత విద్యార్థులు సైతం అధిక ఫీజులు కట్టించే విధంగా ఇబ్బందికి గురిచేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజు నియంతనలో చట్టం తీసుకు రావాలని, అదేవిధంగా అధిక పీసులు చేస్తున్న యజమాన్యంపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని, రక్షణలో విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సిఐ వెంకటేష్

**సదాశివపేట, మార్చి 21 (ప్రభాతవార్త):** స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం సదాశిపేట డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంటును సిఐ వెంకటేశం ప్రారంభించారు. అనంతరం సిఐ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీకాంత్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఆర్గనైజర్ మహేష్, చిన్న సాయి, వెంకట్ మహేష్, నవీన్, విక్రమ్ పాల్గొన్నారు.

### బిజెపి నూతన కార్యాలయం ప్రారంభం

**జిన్నారం, మార్చి 21, ప్రభాతవార్త :** బొల్లారం 272 డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన నూతన బీజేపీ కార్యాలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చెసి కార్యాలయాన్ని ప్రారంభించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలకు బీజేపీ పూర్తి స్థాయిలో సన్నద్ధం అవుతున్నట్లు నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బొల్లారం డివిజన్ లో బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వి.ప్రతాప్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి సీనియర్ నాయకులు కె. నర్సింగ్ రావ్, రవీందర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ చారి, ప్రధాన కార్యదర్శి అఖిల్, యశ్వంత్, సంతోష్, సురేందర్, సురేష్, కిషోర్, మోహిత్, విష్ణు చారి, శివ చారి, ధనుంజయ, లక్ష్మీదేవి, యోగి, సురేష్, భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అల్లాదుర్గంలో రంజాన్ వేడుకలు



ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**అల్లాదుర్గం, మార్చి 21, ప్రభాతవార్త:** మండలంలో శనివారం ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. రంజాన్‌ను మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్ఐ శంకర్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

**చిలిపిచెడ్ మండలంలో...**

**చిలిపిచెడ్, మార్చి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంతోపాటు ఫైజాబాద్ అజ్జమరి, బండ పోతుగల్, చిట్కుల్ చండూర్, గౌతాపూర్ గ్రామాల్లో శనివారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లిం పెద్దలు, ఆయా పార్టీల, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



రంజాన్ వేడుకల దృశ్యం



శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీమంత్రి, సెట్విన్‌చైర్మన్



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న నరోత్తం



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న సత్యనారాయణ



జోగిపేటలో ఈద్గావద్ద ప్రార్థనలో పాల్గొన్న క్రిష్ణారెడ్డి



పుల్కల్‌లో ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు



మునిపల్లిలో...



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# ఘనంగా రంజాన్ వేడుకలు

**న్యాల్‌కల్, మార్చి 21, ప్రభాతవార్త:** మండలంల శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ముస్లింలు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. గ్రామంలోని హిందూ మిత్రులను ముస్లింలు ఇళ్లకు ఆహ్వానించి షుర్కుంబా తీపిని తాగించి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండగ ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించి ప్రజలకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, మార్చి 21, ప్రభాతవార్త:** మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ముస్లింలు సామూహికంగా ప్రార్థనలు చేసి ఈద్ ముబారక్ తెలుపుకున్నారు మండల పరిధిలోని దుదిగొండలో మాజీ సర్పంచ్ రాజు ముస్లింలకు ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రతిబ అనిల్ పటేల్, ముస్లింలు పాల్గొన్నారు.

**సిర్గాపూర్ మండలంలో...**

**సిర్గాపూర్, మార్చి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసి ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్యాణ్‌రావుపాటిల్, సంజీవన్‌రావు పాటిల్‌లు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాసీమ్, నారాయణ సేట్, జబ్బార్, ఖలీం, నవీన్ గౌడ్, హుస్సేని, మహమ్మద్‌హుస్సేన్, రహీం పాల్గొన్నారు.

**మునిపల్లి మండలంలో...**

**మునిపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త):** మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లింలు శనివారం ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ప్రార్థనలు జరిపారు. మండలంలోని మునిపల్లి, ఖమ్మంపల్లి, అంతారం, బుధేరా, కంకోల్, గోప్లారం, ఇబ్రహింపూర్, మల్లిఖార్జునపల్లి, అల్లాపూర్, హైద్లాపూర్, బోడపల్లి, లింగంపల్లి, మగ్దుంపల్లి, మేళాసంగెం, పెద్ద చెల్మెడ, లోనిఖుర్దు, లోనికలన్, గార్లపల్లి, మక్తక్యాసారం, చీలపల్లి, తాటిపల్లి తదతర గ్రామలలో ముస్లింలు ఈద్గాల వద్ద జరిపి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ఉమ్మడి పుల్కల్ మండలంలో...**

ఉమ్మడి పుల్కల్ మండలంలో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట, ముద్దాయిపేట, పుల్కల్, బస్వాపూర్, మిన్‌పూర్, ముదిమాణిక్యం, గొంగ్లూర్ గ్రామాలలో చౌటకూర్ మండలలోని చౌటకూరు, సుల్తాన్‌పూర్, కోర్పోల్, పోచంపల్లి, లక్ష్మసాగర్ తదితర గ్రామాలలో మైనార్టీలు ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**పేటలో...**

**సదాశివపేట, మార్చి 21 (ప్రభాతవార్త):** హిందువులకు దసరా క్రైస్తవులకు క్రిస్టమస్ పండుగలు ఎలాగో ముస్లింలకు రంజాన్ పండుగ అంత గొప్పదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ అన్నారు. సదాశివపేటలోని సిద్దాపూర్ కాలనీలోగల ఈద్గావద్ద పురపాలక సంఘం రంజాన్ ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు చింత సాయినాథ్, కౌన్సిలర్లు నాయకులతో సహా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ ఈద్గా వద్దకు వెళ్లి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడూ ఇలాగే మనమంతా కలిసి ఉండాలని వారు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకున్నారు.



న్యాల్‌కల్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**జోగిపేటలో...**

**జోగిపేట, మార్చి21(ప్రభాతవార్త):** రంజాన్ పర్వదినాన్ని శనివారం జోగిపేటలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరంచి ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే పట్టణంలోని పలు మజీదుల్లోనూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని స్నేహితులను కలుస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈద్గావద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్.క్రిష్ణారెడ్డి పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొంతమంది కౌన్సిలర్లు మైనార్టీలకు గిఫ్ట్ బ్యాగులు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

**జహీరాబాద్ మండలంలో...**

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రంజాన్ పండగను శనివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసి ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. ఈద్గావద్ద ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బిఆర్ఎస్ నాయకులకు, బిఆర్ఎస్ కౌన్సిలర్లకు, ముస్లిం మత పెద్దలు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



జహీరాబాద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకుని శనివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, సెట్విన్ చైర్మన్ నందారం గిరిధర్‌రెడ్డి ముస్లింలకు ఈద్గా మైదానం వద్ద కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనస్, కౌన్సిలర్లు, నాయకులు హుగ్గెల్లి రాములుయాదవ్ పాల్గొన్నారు.

**రంజాన్ వేడుకల్లో ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ మహ్మద్ అబ్దుల్లా ఆహ్వానం మేరకు నరోత్తం అబ్దుల్లా ఇంటికి చేరుకుని తీపిని స్వీకరించి మహ్మద్ అబ్దుల్లా, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండి మోహన్, ఎస్.గోపాల్, అబ్దుల్ మాలిక్, జి మల్లేశం, చెంగల్ జైపాల్, ఎస్.శ్రీనివాస్, బి.దిలీష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

## నర్సాపూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

**నర్సాపూర్ మార్చి 21, ప్రభాతవార్త:** పట్టణంలో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతరెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజుయాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేరువేరుగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం వివిద రాజకీయ నాయకులు ముస్లింలతో అలాయ్ బలాయ్ తీసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు నహిమోద్దీన్, రిజ్వాన్, దావూద్, హబీబ్‌ఖాన్, రశీద్, రవూఫ్, అజ్మత్, మోహిజద్దీన్, ఇలియాజ్, రియాజ్ పాల్గొన్నారు.

### రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే, ఎంపి...



ముస్లింలతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపి సురేష్‌కుమార్ షెట్కార్

**నారాయణఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త :** పట్టణంలోని ఈద్గా సమీపంలో ఏర్పాటు చేసిన రంజాన్ పండుగ వేడుకల్లో జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగేష్‌శేట్కర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని అలయ్ బలయ్ అని పలకరిస్తూ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, మార్చి 21, ప్రభాతవార్త :** ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినం వేడుకల్లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్ చెరు పట్టణంలోని వివిధ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డిలు పాల్గొని, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్నా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



## ఖేడ్‌లో కుస్తీమే సవాల్..

**నారాయణఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ మండలం హనుమంతరావుపేట శ్రీవెంకటేశ్వర స్వామి ఉత్సవాలు, అదేవిధంగా నాటక ప్రదర్శనలు వైభవితంగా జరిగాయని హనుమంతరావుపేట సర్పంచ్ అంబటి తులసి బాయి రాజు తెలిపారు. అదేవిధంగా నారాయణపేటలో గత మూడు రోజుల నుంచి ఉగాది ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు ఆడపడుచులు బోనాలు తీసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. రెండో రోజు ఉత్సాహంగా బండ్ల ప్రదర్శన కావించారు మూడవరోజు రసవత్తరంగా కొనసాగాయి. ఈ కుస్తీ పోటీలకు కర్ణాటక, మహారాష్ట్ర ఆంధ్ర వివిధ రాష్ట్రాల నుంచి మల్ల యోధులు తరలివచ్చి కుస్తీ పోటీలో పాల్గొన్నారు. అంతేకాకుండా పురుషులతోపాటు మహిళలు సైతం కుస్తీ పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ కుస్తీ పోటీలు 50 రూపాయల కొబ్బరికాయ నుండి 18 విలువగల వెండి కడెం వరకు ఉంటుందని జాతర నిర్వహకులు దారం మహేష్ సెట్, ప్రముఖ వ్యాపారవేత్త బిఎస్ విర్శెట్టి పటేల్, రాచప్ప షెట్కార్, శెట్టి శంకర్ పటేల్, గ్రామ పెద్దలు నవత నర్సింబ్సేట్, ఇప్పల బాలయ్య, రామకృష్ణ సార్, ఉప్పరి రాములు, ఎలుగొడ్ల అంబదాస్, పూజారి రాజు, పూజారి రవీందర్, తెలిపారు. ఈ కుస్తీ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఉత్సాహకులు తరలివచ్చారు చివరిరోజు పాశుబండ్ల ప్రదర్శనతో ఉగాది ఉత్సవాలు ముగియనున్నాయి.

### హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకే నగర సంకీర్తన



సదాశివపేటలో నగర సంకీర్తన చేస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 21 (ప్రభాతవార్త):** హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకే విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి పవన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం 10వ రోజున నగర సంకీర్తనలు భాగంగా పట్టణంలోని జ్యోతి థియేటర్ పక్కన భవాని మందిరం నుండి ప్రారంభమై గొల్లకెరి, నాగుల కట్ట, చాకలికేరి భవాని మందిరం నుండి లోపలి కోట హనుమాన్ మందిరం వరకు చేరుకొని సామూహి కంగా శ్రీరామ జయరామజయ జయ రామ అను కీర్తనతో నగర సంకీర్తన అనంతరం పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

### 25 వరకు రైతు భరోసాకు ధరఖాస్తులు ఆహ్వానం : ఏవో

**న్యాల్‌కల్, మార్చి 21, ప్రభాతవార్త:** 28 ఫిబ్రవరి 2026వరకు పట్టాదారు పాసుపుస్తకాలు అందుకున్న రైతులు రైతు భరోసా అందుకునేందుకు ఈ నెల 25వ తారీఖు వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి ఎన్ అభినాష్ వర్మ పేర్కొన్నారు. మండలంలో 943 మంది పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు రైతు భరోసా కోసం అర్హులయి ఉండగా శనివారం వరకు 281 మంది రైతులు రైతు భీమాకై ధరఖాస్తులు చేసుకుని ఉన్నారని, మొగతా రైతులు 25వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకునేలా చూసుకోవాలని సూచించారు. రైతు భరోసా కొరకు రైతులు ధరఖాస్తు పత్రంతో పాటు పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ ఖాతా పాసుపుస్తకం, ఆధార్ కార్డుల జిరాక్సు పత్రాలు జతచేసి సమీపం ఏఈఓలకు అందచేయాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ మండల రైతులకు సూచించారు.



కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నేతలు

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్ మార్చి 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన బండారి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నరేందర్‌రెడ్డిలను శనివారం ఆంజనేయులుగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డిలు శాలువాలతో సన్మానం చేశారు. ఇందుకు నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌కు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్‌కు, గ్రంథాలయం సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివంపేట మండలం అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, రాధాకృష్ణగౌడ్, సుదీర్‌గౌడ్, తుల్జారంపేట సర్పంచ్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### వెల్దుర్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు..

**వెల్దుర్తి. మార్చి 21, ప్రభాతవార్త :** ఉమ్మడి మండల వ్యాప్తంగా శనివారం ముస్లింలు రంజాన్ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి స్థానిక హనుమాన్ చౌరస్తా నుండి డబ్బు చప్పులతో చిన్న పెద్ద కలసి గ్రామ శివారులోని సయ్యద్ కమల్ దర్గా వద్ద చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

**చిన్నశంకరంపేటలో...**



ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**చిన్నశంకరంపేట, మార్చి 21, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

**నర్సాపూర్ మార్చి 21, ప్రభాతవార్త :** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిలిప్‌చెడ్ మండలం అంతారంగ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన ఎల్లమ్మ దేవి ఆలయ నిర్మాణానికి బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ తన వంతు గా రూ.50,100/ ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఆలయాలు నిర్మించడం ఎంతో సంతోషకరమని ఆలయాల్లో నిత్యం పూజలు నిర్వహించాలని ఆయన గ్రామస్తులను కోరారు అనంతరం గౌడ సంఘం నాయకులు ఆలయ నిర్మాణదాత రమేష్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్ ప్రకాష్ గౌడ్ చిన్న మల్లా గౌడ్ యాద గౌడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు